క్లుప్తంగా

యుద్ధప్రాతిపదికన పనులు



నెక్లెస్ రోడ్ పనులపై ఆరా తీస్తున్న కమిషనర్ రవీందర్‌రెడ్డి

సిద్దిపేటజోన్: కోమటిచెరువు సుందరీకరణలో భాగంగా జరుగుతున్న నెక్లెస్ రోడ్డు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి సూచించారు. శనివారం ఆయన నెక్లెస్ రోడ్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బీమ్, రీటైనింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నెక్లెస్ రోడ్డు వెనక భాగంలో ఉన్న కొబ్బరి చెట్టు ఆర్టిఫీషియల్ డ్రిప్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు మహేశ్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

సిద్దిపేటజోన్: ప్రస్తుతం వస్తున్న కొత్త సాంకేతికతను అందిపుచ్చుకొని ముందుకు సాగాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపల్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం ప్రక్రియలో భాగంగా మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఇంధన పొదుపు ఉద్దేశంగా నిర్వహించిన కార్యక్రమంలో వీధి విద్యుత్ దీపాలు, వ్యర్థ పదార్థాల నిర్వహణ, బిల్డింగ్ కోడ్స్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

'అప్పుల కుప్పగా తెలంగాణ'

హుస్నాబాద్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్రం ఆర్థికంగా మిగులు ఆదాయం ఉన్న పరిస్థితి నుంచి నేడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని బీజేపీ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రభారి గుజ్జు సత్యనారాయణరావు అన్నారు. పట్టణంలో శనివారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి, భారత మాత, పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శ్యామప్రసాద్ ముఖర్జీలను స్మరిస్తూ నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మ శ్రీరాంచక్రవర్తి, సురేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు విజయపాల్‌రెడ్డి, అసెంబ్లీ కో-కన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు ఉన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

అక్కన్నపేట(హుస్నాబాద్): పంచాయతీలు, మున్సిపాలిటీలకు పన్నులు ఎగ్గొట్టి నిబంధనలకు విరుద్ధంగా వేస్తున్న లేఅవుట్లపై అధికారులకు ఏమాత్రం పట్టింపులేదని వైఎస్సార్ టీపీ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని కావాలన్న అధికారుల చేతులు తడపాల్సిన పరిస్థితి ఉందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అవినీతి రాజ్యమేలుతోందన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి అవినీతిపరులైన అధికారులపై చర్యలు తీసకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గట్టు సాయి, బడుగు రమేశ్, శంకర్, యాదగిరి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సిద్దిపేటరూరల్: మండల పరిధిలోని రాఘవాపూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నట్లు విద్యుత్ ఏడీ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాఘవాపూర్, పెద్దలింగారెడ్డిపల్లి, ఇంద్రగూడెం గ్రామాలకు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

యువత క్రీడల్లో రాణించాలి

మద్దూరు(హుస్నాబాద్): యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సర్పంచ్ దొమ్మ బాలమణిబాలకృష్ణ అన్నారు. శనివారం దూళ్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో కూటిగల్ కబడ్డీ క్రీడా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో దూళ్మిట్ట మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వరలక్ష్మిసాగర్, రెడ్యానాయక్ తండా సర్పంచ్ శివలాల్, ఉపసర్పంచ్ రేణుక, నిర్వాహకులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయానికి విరాళం

నంగునూరు(సిద్దిపేట): అక్కేనపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయానికి ఎంపీటీసీ బెదురు తిరుపతి రూ.21,116ల విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశం, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ నాగేంద్రం, సత్యనారాయణరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు వెంకట్రామిరెడ్డి, యాదగిరి, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తిచేయాలి

జగదేవ్‌పూర్ మండల సమావేశంలో గడా అధికారి ముత్యంరెడ్డి



మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్

జగదేవ్‌పూర్(గజ్వేల్): గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని గడా అధికారి ముత్యంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం ఎంపీపీ బాలేషంగౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని చెప్పారు. మండలంలోని ఏ గ్రామంలో అయినా అభివృద్ధి పనులు పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పీర్లపల్లి సర్పంచ్ యాదవరెడ్డి తమ గ్రామంలో 199 సర్వే నంబర్‌లో 200 ఎకరాలకు సంబంధించిన భూ సమస్య ఉందని, రైతులకు పట్టాలు లేక రైతుబంధు, బీమా రావడం లేదని చెప్పగా.. తహసీల్దార్ స్పందించి ట్రిబుల్ ఆర్‌లో కొంత భూమి పోతుందని, పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జగదేవ్‌పూర్ మండలంలోని పెద్ద చెరువులకు కాళేశ్వరం నీళ్లు నింపాలని ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి సభ దృష్టికి తీసుకురాగా గడా అధికారి స్పందించారు.

సర్పంచ్‌లు డుమ్మా..

మండల సర్వసభ్య సమావేశానికి ఎక్కువ మంది సర్పంచ్‌లు డుమ్మా కొట్టారు. మండలంలో మొత్తం 24 మంది సర్పంచ్‌లకు నలుగురు సర్పంచ్‌లు మాత్రమే హాజరుకాగా 20 మంది సర్పంచ్‌లు రాలేకపోయారు. తిగుల్ సర్పంచ్ భానుప్రకాశ్‌రావు మాట్లాడుతూ.. పనిచేసిన బిల్లులు రావడంలో జాప్యం జరుగుతుందని, పంచాయతీ ఖాతాలో డబ్బులు ఫ్రీజింగ్‌లో ఉంటున్నాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే వేణుగోపాలస్వామి ఆలయం నాలుగేళ్లుగా అసంపూర్తిగా ఉందని చెప్పారు. ఇటిక్యాల సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గ్రామంలో రైతుల పొలాల వద్ద కరెంట్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని కరెంట్ కట్ చేస్తున్నారని, కొంత మంది రైతుల పేర్లతో డీడీ తీసి వారు బిల్లు చెల్లించకుంటే మిగతా రైతులందరి కనెక్షన్‌లు కట్ చేస్తున్నారని చెప్పగా గడా అధికారి ముత్యంరెడ్డి స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ రంగారెడ్డి, కొండపోచమ్మ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు భగవాన్, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రఘువీరారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'బాలక్క సేవలు మరువలేనివి'



వేడుకల్లో సంస్థ సభ్యులు, మహిళలు

హుస్నాబాద్: బాల వికాస వ్యవస్థపకురాలు బాలక్క ప్రజలకు చేస్తున్న సేవలు మరువలేనివని బాల వికాస వాటర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి కొనియాడారు. మండలంలోని తోటపల్లిలో ప్రాథమిక పాఠశాలలో పిల్లలు, గ్రామస్తులు కలిసి శనివారం బాలక్క పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేడం లింగమూర్తి మాట్లాడుతూ.. బాల వికాస సేవా సంస్థ ద్వారా మహిళలు, పిల్లలు, అనాథల సంక్షేమ కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సరస్వతి, బాల వికాస కో-ఆర్డినేటర్లు జ్యోతి, నిర్మల, కవిత, రేణుక, లక్ష్మి తదితరులు ఉన్నారు.

రైతు రుణమాఫీ చేయాలి



కాస్గల్ ఇంటింటి యాత్రలో శ్రీనివాస్‌రెడ్డి

తొగుట(దుబ్బాక): రైతు రుణమాఫీ చేసి హామీని నెరవేర్చాలని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మండలంలోని కాస్గల్, గుడికందుల గ్రామంలో శనివారం ఇంటింటి పాదయాత్ర నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకర్లు రైతులకు నోటీసులిస్తున్నారని, దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేసిందని గుర్తుచేశారు. పాదయాత్రలో ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తోందన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలను గద్దెదించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



విద్యార్థులతో హెచ్‌ఎం శివలింగం

దుబ్బాక: విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు విద్యా బోధనలు చేశారు. రాయపోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం శివలింగం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని ఖమ్మంపల్లి హైస్కూల్లో శనివారం ఘనంగా స్వపరిపాలనా దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ బురుజుకింది మల్లేశం, ఉపాధ్యాయులు రమేశ్‌రెడ్డి, దేవయ్య, మహారాజ్, రవి, పద్మ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

ములుగు(గజ్వేల్): పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కంకణబద్ధులు కావాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నలగామ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ములుగు మండలం వంటిమామిడిలో బీజేపీ మండల అధ్యక్షుడు రమేశ్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీకి కార్యకర్తలే బలమని, కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షుడు స్వామి,ప్రధాన కార్యదర్శి యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి

ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్

హుస్నాబాద్: రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఈ నెల 6న ప్రవేశపెట్టే ఆర్థిక బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ డిమాండ్ చేశాడు. పట్టణంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నుంచి చెబుతున్న కేజీ టూ పీజీ ఉచిత నిర్బంధ విద్యపై స్పష్టత ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలుగా విద్యకు నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేవని, సంక్షేమ హాస్టళ్లలో 4 నెలల నుంచి కాస్మోటిక్స్ బిల్లులు రావడం లేదన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని జనార్దన్ డిమాండ్ చేశాడు. సమావేశంలో సంఘ నాయకులు చందు, తిరుపతి, అవినాష్, శ్రీనివాస్, రాజు తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **వేతనాలు ఇవ్వండి సారూ..**

జగదేవ్‌పూర్(గజ్వేల్): రెండు మూడు నెలల నుంచి వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం మండల కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి ఎంపీడీఓ శ్రీనివాస్‌వర్మకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. నెలల నుంచి వేతనాలు రాకపోతే మేం ఎట్లా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని, లేనిచో విధులకు రాకుండా ఆందోళన బాట పడతామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

◆ **పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ**

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని తిమ్మాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు ఫ్రెండ్లీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మైక్‌సెట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా ఎఫ్‌టీఏ అధ్యక్షుడు కాశీనాథ్ మాట్లాడుతూ.. పది సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో వివిధ రకాలుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు శేఖర్, రామకృష్ణారెడ్డి, ఇబ్రహీం, ఉపాధ్యాయులు ప్రభాకర్, కనకయ్య, జ్యోతి, గణేశ్, సర్పంచ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

◆ **పీఆర్టీయూ డైరీ ఆవిష్కరణ**

చిన్నకోడూరు(సిద్దిపేట): పీఆర్టీయూ డైరీని శనివారం మండల పరిధిలోని సికింద్లాపూర్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం వెంకట్‌రాజం మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలతో పాటు ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సంఘం పీఆర్టీయూ అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలలో పారదర్శకత పాటించాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి సతీశ్, ధర్మయ్య, సీఆర్పీ తిరుపతి, హెచ్‌ఎం బాల్‌లింగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ **'కాళేశ్వరం జలాలతో దుబ్బాక సస్యశ్యామలం'**

తొగుట(దుబ్బాక): కాళేశ్వరం ప్రాజెక్టు జలాలతో దుబ్బాక నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి తెలిపారు. కూడవెల్లి వాగులోకి గోదావరి జలాలు వదిలిన సందర్భంగా చందాపూర్ వద్ద బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి శనివారం జలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ వెలుపుల స్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, నాయకులు మల్లారెడ్డి, కనకయ్య, పోచయ్య, నర్సింలు పాల్గొన్నారు.

◆ **జూనియర్ కళాశాలలో భోజన సదుపాయం కల్పించాలి**

మద్దూరు(హుస్నాబాద్): వివిధ గ్రామాల నుంచి వచ్చే జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించాలని చేర్యాల డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆముదాల రంజిత్‌రెడ్డి, సుద్దాల భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లోని మధ్యాహ్న భోజనాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూనియర్ కళాశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం లేకపోవడంతో వారు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల నాయకులు సంజు, అనిల్, లిఖిత్, కార్తీక్, రామ్‌చరణ్, నితిన్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ **రామానుజన్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ**

గజ్వేల్: గతేడాది నిర్వహించిన రామానుజన్ టాలెంట్ టెస్ట్‌లో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ పాఠశాలకు చెందిన జస్మితారెడ్డి, వైష్ణవి, హర్షవర్ధన్‌లు జిల్లాస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించారు. అదేవిధంగా అదే పాఠశాలకు పలువురు విద్యార్థులు ద్వితీయ, తృతీయ ర్యాంక్‌లు సాధించారు. వారిని శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ రాయప్ప అభినందించారు.

◆ **భాషాపండితులు, పీఈటీలకు పదోన్నతి కల్పించాలి**

సిద్దిపేటకమాన్: భాషా పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర పండిత ఐక్యవేదిక జేఏసీ సిద్దిపేట నాయకులు అన్నారు. రాష్ట్ర పండిత పీఈటీల జేఏసీ పిలుపు మేరకు సిద్దిపేట అంబేడ్కర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహనికి శనివారం పండిత ఐక్యవేదిక నాయకులు వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. కార్యక్రమంలో కాంతికృష్ణ, శశి, ప్రవీణ్, మంజుల, ఇందిరా పాల్గొన్నారు.

◆ **మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా చిరంజీవి**

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని నాగసముద్రాల గ్రామ మత్స్య సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా అప్పేస చిరంజీవి ఎన్నికయ్యారు. శనివారం గ్రామంలో ఇటీవల మత్స్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో డైరెక్టర్లుగా గెలిచిన వారితో గ్రామ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా అప్పేస చిరంజీవి, ఉపాధ్యక్షుడిగా మాటం వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా సంపత్, కార్యదర్శిగా బైరి సాయిలు, కోశాధికారిగా రాజమల్లయ్యను ఎన్నుకున్నారు. కాగా ఎన్నికల అధికారిగా మత్స్యశాఖ నుంచి పి.సతీష్‌రెడ్డి వ్యవహరించారు.

◆ **రెండు లగ్జరి బస్సులు ఏర్పాటు**

హుస్నాబాద్: హుస్నాబాద్ నుంచి సిద్దిపేట మీదుగా హైదరాబాద్‌కు రెండు లగ్జరి బస్సులను ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే బస్సు సర్వీస్‌ల్లో అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు హుస్నాబాద్ ఆర్టీసీ డిపోకు మేనేజర్‌ను నియమించినట్లు తెలిపారు. బస్సులను ఏర్పాటు చేసినందుకు మంత్రి హరీశ్ రావుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

◆ **ఔదార్యం చాటిన దివ్యాంగుడు**

దుబ్బాక: దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన ఓ దివ్యాంగుడు మిషన్ భగీరథ నీటి వృథాను అరికట్టాడు. తిరుమలాపూర్ గ్రామంలో అంబేడ్కర్ చౌరస్తాలో మిషన్ భగీరథ నల్లపైపు పాడైపోవడంతో రెండు నెలల నుంచి నీరు వృథాగా పోతోంది. అది గమనించిన దివ్యాంగుడు నర్సింలు తన పెన్షన్ డబ్బులతో కొత్త నల్లాను బిగించి నీటి వృథాను అరికట్టాడు. నర్సింలు ఔదార్యానికి పలువురు అభినందిస్తున్నారు.

◆ **అభ్యర్థులపై కేసులను ఎత్తివేయాలి**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కానిస్టేబుల్, ఎస్‌ఐ అభ్యర్థులు న్యాయం చేయాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడించిన ఘటనలో వారిపై కేసులు నమోదు చేయడం విడ్డూరమని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ శనివారం డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అరవింద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. పోలీస్ అభ్యర్థులపై పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డి



అరుణ్‌ను సన్మానిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

తొగుట(దుబ్బాక): ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌కు దైవాశీస్సులు మెండుగా ఉన్నాయని ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఘనపురంలో లక్ష్మీనర్సింహస్వామి కల్యాణమహోత్సవంలో శనివారం ఆయన పాల్గొన్నారు. మండలంలో విద్యుత్ సమస్యలపై ప్రజా ప్రతినిధులు ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ట్రాన్స్‌కో డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఎంపీ ఆదేశించారు. బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన అరుణ్‌కుమార్‌ను ఎంపీ ప్రభాకర్‌రెడ్డి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ మండల ఉపాధ్యక్షులుగా పాశికంటి వికాస్(లింగంపేట), చింత భైరారెడ్డి(గుడికందుల), బెజ్జరమైన కనకరాజు(వెంకట్రావుపేట), ప్రధాన కార్యదర్శులుగా రాజశేఖర్(ఘనపురం), బక్కోల్ల సంతోష్‌రెడ్డి(తొగుట), బట్టికాడి సురేష్‌గౌడ్(జప్తిలింగారెడ్డిపల్లి), కోశాధికారులుగా చిలువేరి నరేశ్(లింగాపూర్), లచ్చోల్ల నాగరాజు(రాంపూర్), సంయుక్త కార్యదర్శులుగా జిట్టమైన ఆంజనేయులు(తుక్కాపూర్), బుర్ర ఎల్లాగౌడ్(ఎల్లారెడ్డిపేట)లను ఎన్నుకున్నారు. యూత్ కార్యవర్గ సభ్యులను ఎంపీ అభినందించారు.

సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి

మిరుదొడ్డి(దుబ్బాక): సబ్బండ వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అల్వాలలో పలు అభివృద్ధి పనులకు శనివారం ఆయన భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జెల సాయిలు, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, జెడ్పీటీసీ సూకూరి లక్ష్మీలింగం, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, కో ఆప్షన్ మెంబర్ ఎండీ.అహ్మద్, సర్పంచ్ కిష్టయ్య పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

యువత క్రీడా రంగంతో పాటు అన్ని రంగాల్లో రాణించి మంచి పేరు సంపాదించాలని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రమైన మిరుదొడ్డిలో కేపీఆర్ యువసేన అధ్వర్యంలో నిర్వహించిన దుబ్బాక నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. టోర్నీలో మల్లాయిపల్లి టీం విన్నర్‌గా నిలవగా, మిరుదొడ్డికి చెందిన టీం రన్నర్‌గా నిలిచాయి. క్రీడా టీమ్‌లకు ట్రోఫీతో పాటు నగదు పురస్కారం అందించారు.

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండల కేంద్రంలో మంగోల్ సర్పంచ్ పుల్లోజు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా కేలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, సర్పంచ్ మహిపాల్, ఉపసర్పంచ్ కల్పన, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ లగిశెట్టి కనుకయ్య, నాయకులు పాల్గొన్నారు.

రక్షణ చట్టాలపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న షీటీమ్ సభ్యులు

హుస్నాబాద్: విద్యార్థి దశ నుంచే బాలికలు, మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని షీటీమ్ సభ్యులు సూచించారు. పట్టణంలోని కేజీబీవీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా విద్యార్థినులకు రక్షణ చట్టాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీమ్ సభ్యులు మాట్లాడుతూ.. షీటీమ్ పోలీసులు మహిళలు, విద్యార్థుల భద్రత, రక్షణ కోసం పని చేస్తున్నాయన్నారు. మానసికంగా, శారీరకంగా ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురి చేసినా సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థినులు చదువుకునే సమయంలో ఓ లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికి అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై మల్లేశం, మహిళా కానిస్టేబుల్ రజిత, కానిస్టేబుల్ దుద్యానాయక్, పాఠశాల హెచ్‌ఎం మమత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముమ్మరంగా అభివృద్ధి పనులు



పనులను పరిశీలిస్తున్న కమిషనర్ గణేశ్‌రెడ్డి

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని కమిషనర్ పాతూరి గణేశ్‌రెడ్డి అన్నారు. శనివారం దుబ్బాక పట్టణంలో రూ.20లక్షల టీయూఎఫ్‌ఐడీసీ నిధులతో నిర్మిస్తున్న రెడ్డి సంఘం కమ్యూనిటీ హాల్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నాణ్యత ప్రమాణాలతో పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ నరేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

ములుగు(గజ్వేల్): మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన డీలర్ ఆంజనేయులు కుటుంబానికి మండల పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, ఎంపీపీ లావణ్య అంజన్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత కుటుంబానికి అండగా బీమా

ములుగు(గజ్వేల్): అన్నదాత కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రైతు బీమా' పథకం ఎంతగానో దోహదపడుతుందని ములుగు మండలం వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, మండల పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డిలు అన్నారు. మండలంలోని శ్రీరాంపూర్ సర్పంచ్ గుంటి లలిత భర్త మల్లేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా రైతుబీమా పథకం ద్వారా ఆయన పేరిట మంజూరైన రూ.5లక్షలు భార్య (సర్పంచ్)లలితకు, అదే విధంగా నర్సాపూర్ గ్రామంలో ప్రమాదవాశాత్తు మరణించిన డప్పు శంకర్ కుటుంబానికి రూ.5లక్షల చొప్పున చెక్కులను ఎంపీపీ లావణ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేశ్‌గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులతో కలసి శనివారం వారు అందజేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఎంపీటీసీ నవ్యశ్రీరాజేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ స్రవంతికనకేశ్, నాయకులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు

నేటి నుంచి శివరాత్రి వరకు కొనసాగనున్న కార్యక్రమాలు



ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం



గుట్టపై కాకతీయులు నిర్మించిన ఆలయం

మద్దూరు(హుస్నాబాద్): ప్రముఖ పుణ్యక్షేత్రమైన బెక్కల్ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేటి నుంచి శివరాత్రి వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయని తెలిపారు.

రోజూవారీ కార్యక్రమాలు

నేడు తెల్లవారుజామున 5 గంటలకు స్వామివారి మేలుకొల్పు అనంతరం 6 గంటలకు దీక్షకుంభంతో ఉత్సవాలను ప్రారంభిస్తారు. 10 గంటలకు స్వామివారికి ఏకాదశ రుద్రాభిశేషకం నిర్వహిస్తారు. సాయంత్రం బండ్ల సేవ, రాత్రి అమ్మాపురం కళాకారులతో నాటక ప్రదర్శన చేస్తారు. 06వ తేదీ సోమవారం ఉదయం స్వామివారికి రుద్రాభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం రాత్రికి నాటక ప్రదర్శన, 07వ తేదీ మంగళవారం స్వామివారికి అర్చనలు, క్షీరాభిషేకాలు చేస్తారు. 08 బుధవారం ఉదయం 8 గంటలకు అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం, గోత్రనామార్చనలు, రాత్రికి సింధు కళాకరులతో నాటక ప్రదర్శన నిర్వహిస్తారు. 9 గురువారం అమ్మవారి కుంకుమార్చన, అభిషేకం, అర్చనలు, రాత్రికి సేవలు, సింధూ కళాకారులతో నాటక ప్రదర్శన. 10 శుక్రవారం ఉదయం 6 గంటలకు గంగ స్నానం అనంతరం 11.45కు అభిజిత్ లగ్నమున స్వామి కల్యాణోత్సవం అనంతరం అన్నదానం చేస్తారు. 11 శనివారం రోజు ఉదయం స్వామివారికి అర్చనలు, అభిషేకాలు చేస్తారు. 12న సప్తమి ఆదివారం రోజు మాదిగానే ప్రత్యేక పూజలు చేస్తారు. 13 ఉదయం బిల్వార్చనలు రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 14 ఉదయం సుంకు బియ్యం సమర్పన, భద్రకాళి అమ్మవారి ఆహ్వాన కార్యక్రమం, ప్రత్యేక పూజలు జరుపబడును. 15 తెల్లవారుజామున 5 గంటలకు అగ్నిగుండ ప్రవేశం అనంతరం వీరభద్ర విజయం గెలుపు కార్యక్రమం జరుపబడును. 16 ఏకాదశ అభిషేకాలు, అర్చన. 17 ద్వాదశ అభిషేకాలు, అర్చన. 18 ఆదివారం త్రయోదశి అభిషేకాలు, అర్చనలు చేసిన అనంతరం రాత్రికి మల్లికార్జునస్వామికి పెద్దపట్నం, గ్రామస్తులతో బోనాలు సమర్పిస్తారు.

నర్సింహస్వామి ఆలయం సిద్ధం

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని అల్లీపూర్ శివారులోని గుట్టల్లో వెలిసిన ఉగ్ర నర్సింహస్వామి ఆలయం ఉత్సవాలకు సిద్ధం చేశారు. మూడురోజుల పాటు ఆలయం వద్ద ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు మీసం నాగరాజు తెలిపారు. ఆదివారం ఉదయం గణపతిపూజ, పుణ్యాహవచనం, అభిషేకం, హోమం, గుట్ట చుట్టూ బండ్లు తిరుగుట, అన్నదాన కార్యక్రమం, సోమవారం బోనాలు, స్వామివారి కల్యాణ మహోత్సవం, మంగళవారం స్వామివారి ఊరేగింపు, రథోత్సవంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.